
# శ్రావణపూర్ణిమ

## శ్రీపద్మావతీశ్రీనివాసకళ్యాణ రక్షాధారణము



ధర్మప్రచార పరిషత్తు

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

# శ్రావణపూర్ణిమ

## శ్రీపద్మావతీశ్రీనివాస కల్యాణ

## రక్షాధారణమహోత్సవము


రచన

**విద్వాన్, డాక్టర్ పమిడికాల్వ చెంచుసుబ్బయ్య**

**డాక్టర్ ఆకెళ్ల విభీషణశర్మ**


"యేన బద్ధో బలీరాజా దానవేంద్రో మహాబలః ।
తేన త్వా మభిబధ్నామి, రక్షే! మాచల మాచల ॥


ప్రచురణ

**ధర్మ ప్రచార పరిషత్తు**

తిరుమల-తిరుపతి దేవస్థానములు

తిరుపతి-517 501


# రథసప్తమి

ప్రథమ ముద్రణ : 2,50,000
2006 - జనవరి

అమూల్యం

ప్రచురణ
**ధర్మప్రచార పరిషత్తు**
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి - 517 501

డి.టి.పి. & ముద్రణ :
కీర్తి ఆఫ్‌సెట్,
ప్రకాశం రోడ్, తిరుపతి,
ఫోన్ : 0877-2229344





# ముందు మాట

"సదా వేంకటేశం స్మరామి స్మరామి"

తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మప్రచారపరిషత్ ద్వారా ఎన్నో అమూల్యమైన పుస్తకాలు ముద్రించి. ఆస్తిక జిజ్ఞాసులోకానికి అందిస్తూంది - ఉచితంగా. తిరుమలలో, స్థానిక దేవాలయాల్లో జరిగే బ్రహ్మోత్సవాలూ, విశేష ఉత్సవాలూ-అందలి ఆధ్యాత్మిక విశేషాలూ సంగ్రహంగానైనా భక్తులకు అందించాలనే ప్రయత్నంలో ఈ సంవత్సరం శ్రావణపూర్ణిమ, వైకుంఠ ఏకాదశి, లక్ష్మీ హృదయం, పుస్తకాలు ముద్రించి, ప్రసాద రూపంగా ఇవ్వడం జరిగింది.

భారతీయులు ఆచరించే పండుగలూ, వ్రతాలూ, నిర్వహించే ఉత్సవాలూ ఎన్నో విజ్ఞానాంశాలతో, ఆరోగ్యధర్మాలతో, తాత్త్విక హృదయంతో, భక్తిభావనతో ఆనందోత్సాహ నిధులై వుంటాయి. "జ్ఞాత్వా కర్మాణి కుర్వీత"- ఏ పనియైనా తెలిసిచేస్తే ఎంతో ప్రయోజనం వుంటుంది.

సూర్యభగవానుణ్ణి ఉద్దేశించి, ఆచరించే 'రథసప్తమి'ని గూర్చి భౌతికంగా, ఆధ్యాత్మికంగా యథాశక్తిగా సామాన్యభక్తకోటికి వివరించాలనేసంకల్పరూపం - ఈ చిన్నపుస్తకం.

త్రిమూర్త్యాత్మక స్వరూపుడైన సూర్యభగవానుడు "సూర్యనారాయణుడు"గా ఆరాధింపబడుతున్నాడు. భారతీయులకు విశ్వమంతా

విష్ణుస్వరూపమే! కనుకనే విష్ణుసహస్రనామ స్తోత్రం మొట్టమొదటనే "విశ్వం విష్ణుః" అంటూ భౌతికంగా కన్పించే విశ్వం, సాక్షాత్తు విష్ణు స్వరూపమే నని బోధించింది. ఈ బోధ సర్వదా ఆచరణలో అనుభవానికి వస్తే, అదే సర్వత్రవాసుదేవదర్శనస్థితి.

ఉత్తరాయణం, మాఘమాసం, శుద్ధసప్తమి – ఇదొక త్రివేణీసంగమంలాంటి పవిత్రసన్ని వేశం! జగత్తుకే నేత్రంగా ప్రకాశించే సూర్యభగవా నుణ్ణి సప్తాశ్వరథారూఢుణ్ణిగా భావించి, పూజిం చడంలో ఎంతో విశిష్టత ఇమిడివున్నది.

సప్తాచలాధీశ్వరుడైన శ్రీనివాసుణ్ణి, సప్తా శ్వుడైన సూర్యనారాయణుణ్ణిగా సప్తపర్యాయ

ఉత్సవాల్లో రథసప్తమినాడు పూజించి, దర్శించడం ఎంతైనా సముచితంకదా!

ఈ అంశాలను చిన్నపుస్తకంగా సంకలనం చేసి, యిచ్చినవారు తి.తి.దే. ధర్మప్రచార పరిషత్, కార్యదర్శి పమిడికాల్వ చెంచు సుబ్బయ్య. వీరికి ధన్యవాదాలు.

ఆస్తికలోకం 'రథసప్తమి' పుస్తకప్రసాదాన్ని స్వీకరించి, అందలి వైశిష్ట్యాన్నీ, తిరుమలలో జరిగే రథసప్తమినాటి ఉత్సవవిశేషాలనూ, గ్రహించి, ఆనందిస్తా రని ఆశిస్తూ...

సదా శ్రీవారిసేవలో,

తిరుపతి,
13.01.06

**ఎ.పి.వి.ఎన్.శర్మ.**
కార్యనిర్వహణాధికారి,
తి.తి.దేవస్థానములు.

# వినయాంజలి

## "వేంకటేశసమో దేవో నభూతో నభవిష్యతి"

కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటాచలపతి. శ్రీస్వామివారిసేవయే కలిసంతరణమార్గం! స్వామిసన్నిధి భక్తులకు పెన్నిధి.

కలియుగవైకుంఠమైన తిరుమలలో శ్రీవారికి జరిగే మహోత్సవాల్లో 'రథసప్తమి' ఒకవిశిష్టమహోత్సవం! ఒకేరోజు ఏడుమార్లు శ్రీవారిఉత్సవమూర్తులు ఊరేగింపుగా రావడం రథసప్తమినాడు మాత్రమే! భక్తులకు ఎంతటి ఆనందం! కన్నులు ఉన్నందుకు ఆదివ్యసుందరమూర్తులను ఏడుమార్లు, ఏడురూపాల్లో, ఏడువాహనాలపై దర్శించడం ఏడేడు జన్మలపుణ్యఫలానుబంధంకదా!.

ఈ చిన్నిపుస్తకంలో రథసప్తమి నామౌచిత్యం, ఆచరణవిధానం, ఆధ్యాత్మికస్ఫూర్తి, తిరుమలలో రథసప్తమి, మున్నగు విషయాలు సంగ్రహంగా రూపొందింపబడినాయి. పండుగలు భౌతికంగా వినోదాలకూ, విహారాలకూ, రుచికరమైన భోజనాలకూ పరిమితం కాకుండా, అందలి ఆరోగ్యవిశేషాలనూ. ఆధ్యాత్మికస్ఫూర్తినీ, గుర్తించి జరుపుకొన్నప్పుడే పర్వదినం/పుణ్యదినం సార్థకమవుతుంది.

రథసప్తమి తక్కిన సాధారణ పర్వదినంవలెగాక మకరసంక్రాంతివలె పుణ్యదినంకూడా. అందుకే ఏడుకొండలవానికి ఈ రోజు ఏడుమార్లు ఉత్సవం చేస్తున్నారు. ఏడుమార్లు ఉత్సవమూర్తులను దర్శించడంతో, సప్తావరణాలూ, సప్తవిధజ్ఞానభూమికలూ దాటి, జీవుడు శ్రీవాసుదేవపరబ్రహ్మతత్త్వదర్శనుడై ధన్యుడూ, కృతకృత్యుడూ అవుతాడు.

మనశరీరమే రథం. అందు ప్రయాణంచేసే ఆత్మయే సూర్యుడు. సప్తజ్ఞానభూమికలు/సప్తావరణాలూ సప్తాశ్వాలు. ఉత్తరాయణసంచారమే భగవదున్ముఖప్రయాణం. జ్ఞానమే ఏకచక్రం! సహస్రారకమలవికాసకాంతులే సూర్యుని సహస్రకిరణాలు. ఈ యోగశాస్త్రవిశేషాలు పుస్తకంలో ముచ్చటించుకొందాం.

"శ్రీవేంకటసూర్యనారాయణ"కృపాబలంతో సకలలోకాలూ జ్ఞానకాంతుల్లో ప్రకాశించా లనీ, అందరూ అధ్యాత్మికానందసరస్సులో ఓలలాడా లనీ ఆశిస్తూ, "రథసప్తమి"లోనికి ప్రవేశిద్దాం.!

ఇలాంటి రచనాసేవద్వారా అటు శ్రీవారినీ, ఇటు శ్రీవారిరూపసమాజాన్నీ ఏకకాలంలో సేవించి, ఉభయఫలం పొందే అవకాశం కల్పించిన తి.తి.దే. కార్యనిర్వహణాధికారి గౌరవశ్రీ

ఏ.పి.వి.ఎన్. శర్మ మహోదయులకు, ఉన్నతాధికారులకు హార్దకృతజ్ఞతాంజలులు.

సహృదయభక్తపాఠకలోకానికి వినయానందాంజలులు.

ఈ రచనలో సహకారం, స్ఫూర్తి యిచ్చిన రచయితలకు, వ్యాసకర్తలకు, చక్కని సూచనలిచ్చిన పెద్దలకు, హృదయపూర్వక కృతజ్ఞతా నమస్సులు.

సదా శ్రీవారిధార్మికసేవలో,

తి.తి. దేవస్థానములు **ఏమిడికాల్వ చెంచుసుబ్బయ్య**

16.01.2006 కార్యదర్శి, ధర్మప్రచారపరిషత్

ఓం నమో వేంకటేశాయ

# రథసప్తమి

రథసప్తమి ముఖ్యంగా సూర్యుణ్ణి ఆరాధించే పండుగ. ఇది మాఘశుద్ధసప్తమినాడు వస్తుంది. సూర్యగ్రహణంతో సమానమైన పర్వంగా(గ్రహణం) శాస్త్రాలు పేర్కొన్నాయి. ఈనాడు అరుణోదయకాలంలో స్నానంచేయడం, సూర్యుణ్ణి ధ్యానించడం మహాపుణ్య ఫలప్రద మనీ, ఆరోగ్యకర మనీ, అకాలమృత్యుపరిహారక మనీ, మరణానంతరం సూర్యలోకాన్ని పొందుతారనీ మహర్షులు పేర్కొన్నారు. "సూర్యగ్రహణతుల్యా సా శుక్లా మాఘస్యసప్తమీ। అరుణోదయవేళాయాం స్నానం తత్ర మహాఫలం।మాఘేమాసి సితేపక్షే సప్తమీ కోటిపుణ్యదా। కుర్యాత్ స్నానార్ఘ్యదానాభ్యా మాయురారోగ్యసంపదః"– అని.

షష్ఠినాడు రాత్రి ఉపవాసం చేసి, సప్తమినాడు అరుణోదయకాలంలో (సూర్యోదయానికి కొంత ముందు) స్నానం చేస్తే ఏడుజన్మల పాపాలు తొలగుతా

యనీ, రోగాలూ దుఃఖాలూనశిస్తా యనీ, జన్మజన్మాంతర మనోవాక్కాయజ్ఞాతాజ్ఞాతము లనెడి సప్తవిధపాపాలూ హరింపబడతా యనీ ధర్మసింధువు పేర్కొనింది.

## స్నానవిధానం

వ్రతచూడామణిలో "బంగారు, వెండి, రాగి, ఇనుము, వీనిలో దేనితోనయినా చేసిన దీపప్రమిదను సిద్ధం చేసుకొని, దానిలో (నెయ్యి, నూగులనూనె, ఆముదం, ఇప్పనూనె - వీనిలో ఏదోవొకదానితో) దీపం వెలిగించి, ఆ దీపాన్ని నెత్తిపై పెట్టుకొని, నదీతీరానికిగానీ, చెరువుల వద్దకుగానీ వెళ్లి, సూర్యుణ్ణి ధ్యానించి, ఆ దీపాన్ని నీళ్లలో వదలి, ఎవ్వరునూ నీటిని తాకకముందే స్నానం చేయాలి. స్నానం చేసేటప్పుడు ఏడు జిల్లేడాకులుగానీ, ఏడు రేగు ఆకులుగానీ తలపై పెట్టుకోవాలి.

"జననీ త్వం హి లోకానాం సప్తమీ సప్తసప్తికే ।
సప్తవ్యాహృతికే దేవి! నమ స్తే సూర్యమాతృకే"

"సప్తాశ్వాలుండే ఓసప్తమీ! నీవు సకలలోకాలకూ తల్లివి. సూర్యునికి తల్లివైన నీకు నమస్కారం" - అని

చెప్తూ, సూర్యునికి అర్ఘ్య మివ్వాలి. సూర్యుణ్ణి పూజించాలి. పిదప తర్పణం చేయాలి.

సప్తమీవ్రతం - రథసప్తమి ఒక్కటేకాక, కల్యాణ సప్తమి, కమలసప్తమి, శర్కరాసప్తమి, అచలాసప్తమి, రథాంకసప్తమి, మహాసప్తమి, జయాసప్తమి, విజయా సప్తమి, జయంతీసప్తమి, అపరాజితాసప్తమి, మహాజయా సప్తమి, నందాసప్తమి, సిద్ధార్థకాది సప్తమి, సాక్షుభార్యా సప్తమి, సర్షపసప్తమి, మార్తాండసప్తమి, సూర్యవ్రతసప్తమి, సప్తసప్తిసప్తమి, అర్కసంపుటసప్తమి, నింబసప్తమి. మరీచసప్తమి, ఫలసప్తమి - మున్నగు అనేకసప్తమీ వ్రతాలను గ్రంథాలు పేర్కొన్నాయి. ఇవన్నీ సూర్యుణ్ణి గురించిన వ్రతాలే! ఇందులో కొన్ని రథసప్తమినాడు ఆచరించేవి!

పంచాంగకర్తలు రథసప్తమిని 'సూర్యజయంతి' అన్నారు. వైవస్వతమన్వాది ఈనాడే కావడం విశేషం. ఈరోజు అభోజ్యార్క వ్రతాదులు ఆచరించాలి (భోజనం చేయకుండా చేసే వ్రతం). వైవస్వతుడు ఏడవమనువు.

సూర్యుడు వివస్వంతుడు. ఇతనికొడుకు కనుక వైవస్వతుడు (ఇప్పటి మనువు వైవస్వతుడే). ఇతని మన్వంతరానికి రథసప్తమియే సంవత్సరాది- అనగా ఉగాది. మన్వంతరాదివర్వదినం పితృదేవతలకు ప్రియమైనది. కనుకనే రథసప్తమినాడు - మకర సంక్రాంతివలెనే - పితృతర్పణం చేయాలి. పితృదేవతలకు సంతోషం కల్గించాలి. చాక్షుషమన్వంతరంలోని ద్రవిడ దేశాధిపతి అయిన సత్యవ్రతుడే, ఈ కల్పంలో వైవస్వ తుడుగా పుట్టినాడు.

## సూర్యజయంతి

రథసప్తమిని పంచాంగకర్తలు "సూర్య జయంతి" లన్నారు. రాజపుటాన్‌లో సౌరసప్తమి అంటారు. వంగదేశంలో భాస్కరసప్తమి అంటారు కొన్నిప్రాంతాల్లో జయంతిసప్తమి, మహాసప్తమి అంటారు. ఈ పేర్లనుబట్టి ఈ పండుగ విశేషించి. సూర్యారాధనకే ఏర్పడిం దనుట స్పష్టం! పరమాత్మ మాఘశుద్దసప్తమినాడు సూర్యుణ్ణి సృష్టించాడు కనుకనే ఆ దినం 'సూర్యజయంతి'గా ప్రసిద్ధ

శ్రావణంలో చాలా పండుగలు వస్తాయి. దాదాపు 30 రోజులూ ఈ నెలలో పండుగలే! కొందరు శ్రావణాన్ని "విజ్ఞానమాస" మన్నారు. శ్రీవేంకటాచలపతి అవతార నక్షత్రమూ, శ్రీకృష్ణభగవానుని జన్మాష్టమీ, విద్యాధిదేవత యైన హయగ్రీవుల జయంతి, ఆండాళ్ తిరునక్షత్రాలూ, వైఖానసాగమమూలపురుషుడైన విఖనసమహర్షి జయంతి,- ఇలా ఈ మాసంలోనే ఉండడంతో శ్రావణం అన్నివిధాలా వన్నెకెక్కింది. ఈ మాసంలో గృహనిర్మాణం చేపడ్తే 'భృత్యలాభ' మని మత్స్యపురాణం పేర్కొన్నది. ఈ నెలలో జన్మించినవాడు వేదోక్తకర్మలు చేయడంలో సిద్ధహస్తు డవుతా డని 'యవనజాతకం' నిర్ధారించింది. ఈ మాసంలోనే తిరుమలలో పవిత్రోత్సవాన్ని వైఖానసస్వాములు మహా వైభవంగా నిర్వహిస్తారు.

శ్రావణం ఇంత మహత్తుకలది కాగా, ఇక (శ్రావణ) పూర్ణిమ ఎట్టిదో చూద్దాం!

చంద్రుడు అన్నికళలతో పూర్ణుడై వుండే రోజును

ఆచరించినా, తెలియక ఆచరించినా సత్ఫలితంమాత్రం తప్పక వుంటుంది. కానీ తెలిసి ఆచరించడంద్వారా తాను లాభపడుటేగాక, ఇతరులతోనూ చేయించి, వారినీ సత్ఫలవంతుల్ని చేయవచ్చు. ఈ ఆకుల విశేషా లేమిటో గమనిద్దాం.

సూర్యకిరణాల్లోని 'ప్రాణశక్తిని' అత్యధికంగా నిల్వచేసుకొనే వృక్షజాతుల్లో రుద్రాక్ష, జిల్లేడు, రేగు ముఖ్యమైనవి.

**1. రుద్రాక్ష చెట్టు** : ఈ చెట్లు ఎక్కువగా ఉత్తరహిందూస్థాన్‌లో వున్నాయి. వీటిగింజలే రుద్రాక్షలు. వీనిభేదాలూ, ప్రభావాలూ జగద్విదితం. సూర్యకిరణాల్లోని శక్తిని ఇవి ఎక్కువగా గ్రహించి, నిల్వవుంచుకొంటాయి. వాతశ్లేష్మాన్ని హరిస్తాయి. రుద్రాక్షలు నాన బెట్టి, ఆ నీళ్ల సేవిస్తే మశూచిక రాదు. రుద్రాక్షలు శివసంబంధమైనవి.

**2. జిల్లేడు (అర్క)** : ఇది సూర్యకిరణాల్లోని ప్రాణశక్తిని ఎక్కువగా గ్రహిస్తుంది కనుక ఉష్ణకారి. శ్లేష్మ, పైత్య, వాత దోషాలను హరిస్తుంది. చర్మరోగాలను, వాతం

నొప్పులను, కురుపులను, పాము, తేలు విషాన్నీ, పక్షపాతాన్నీ, బోదకాలు వ్యాధినీ, పోగొట్టుంది. ఇందులో తెల్లజిల్లేడు చాలా శ్రేష్ఠం. ఉపయోగించే విధానం తెలిస్తే దీని ఆకులు, పాలు, పూలు, కాయలు అనేకవ్యాధులపై చక్కగా పనిచేసి, ఉపశమనం కల్గిస్తాయి.

**3. రేగు చెట్టు :** (బదరీ) దీనిగింజలు ఘంచిబలాన్ని కల్గిస్తాయి. ఆకులు నూరి, తలకు రుద్దుకొని, స్నానం చేస్తూంటే వెంట్రుకలు పెరుగుతాయి. దీనిఆకుల్ని నలగకొట్టి, కషాయం కాచి, అందులో సైంధవలవణం కలిపి తీసుకొంటే బొంగురుగొంతు తగ్గి, స్వరం బాగా వస్తుంది. దీనిపండ్లు చలువ చేస్తాయి. ఘంచిరక్తాన్ని కల్గిస్తాయి. మూలవ్యాధిని పోగొట్టాయి. పుల్లనివైతే వాతాన్ని తగ్గిస్తాయి. జీర్ణశక్తిని పెంచుతాయి.

(జిల్లేడు, రేగు విషయంలో కొన్ని దోషాలూ వున్నాయి కనుక వైద్యునిద్వారా తెలిసికొని ఉపయోగించాలి)

ఇలా వృక్షజాతిలో జిల్లేడు, రేగుఆకులు సూర్యకిరణాల్లోని ప్రాణశక్తిని అధికంగా గ్రహించి, నిల్వవుంచుకొంటాయి కనుక, ఈ ఆకుల్ని స్పృశిస్తూ స్నానం చేయడంవల్ల వీటిలోని విద్యుచ్ఛక్తీ, నీళ్లలోని విద్యుచ్ఛక్తీ కలిసి, శరీరంపై, ఆరోగ్యంపై ఎంతో ప్రభావాన్ని చూపి, సత్ఫలితాలు ఇస్తాయి. కేవలం రథసప్తమినాడే కాక రోజూకూడ ఈ ఆకుల్ని పెట్టుకొని, స్నానం చేస్తే మంచిది. కానీ కనీసం సంవత్సరానికి ఒక్కమారు తాకినా – వాటిస్పర్శాప్రభావం ఆ సంవత్సరమంతా మనపై వుంటుం దని భావించి, ఈ పండుగనాడు వీటితో శిరస్స్నానం తప్పక చేయా లని పెద్దలు సూచించారు.

ఈ ఆకుల్లో నిల్వచేయబడిన ప్రాణశక్తి, శిరోభాగంలోని సహస్రారాన్ని ఉద్దీపనం చేసి, అందలి నాడులను ఉత్తేజపరుస్తుంది. దానివల్ల మానసిక దృఢత్వం, జ్ఞాపకశక్తీ పెరుగుతాయి. శిరస్సంబంధమైన రోగాలు నశిస్తాయి.

ఈ రోజు చిక్కుడుకాయల్తో రథాన్ని చేసి, అందు సూర్యబింబప్రతిమను తమలపాకుపై కుంకుమతో గీచి ఉంచి. పూజించడమూ కొన్ని చోట్ల ఆచారం.

జిల్లేడూ, రేగూవలె చిక్కుడుకూడా గొప్ప ప్రభావంకలదియే! చిక్కుడుకాయలు స్తన్యవృద్ధి గావిస్తాయి. పురుషత్వాన్ని పెంచుతాయి. ఊపిరితిత్తుల్ని శుభ్రపరుస్తాయి (చిక్కుడు గింజలు, ఆరోగ్యకరములు కావు).

రేగుపండ్లు, చిక్కుడు కాయలు పుష్యమాఘ మాసాల్లో వస్తాయి. చలికాలంలో - వీటిని తగిన పద్ధతిలో ఉపయోగించడం ద్వారా ఎంతో ప్రయోజనం ఉంటుంది.

## మాఘప్రశస్తి

మా + అఘ = పాపం లేనిది - పుణ్యాన్ని కల్గించేది. మనం చేసే పూజలూ, వ్రతాలూ అన్నీ పుణ్యసంపాదనకొరకే! శివకేశవులకు ఇరువురికీ మాఘం ప్రీతికరమైనదే! ఉత్తరాయణం మకరసంక్రమణంతో

ప్రారంభమైనా - రథసప్తమినుండియే పూర్తిగా ఉత్తరాయణస్ఫూర్తి గోచరిస్తుంది. ఈ నాటినుండి వేసవి ప్రారంభమైనట్లే!

దక్షిణాయణ మనే గ్రహణంనుండి విముక్తుడై సూర్యుడు ఈనాటినుండి ఉత్తరదిక్కుగా ప్రకాశిస్తాడు. కనుక దీన్ని సూర్యగ్రహణతుల్యంగా భావించి, తర్పణం చేయాలనే నియమాన్ని పెద్దలు విధించారు. ఉత్తరాయణం- ఉత్తర + అయనం. ఉత్తర-ఉత్-తర= 'మీదిది' అని అర్థం. అయనం = త్రోవ. కాగా 'ఉత్తరాయణం' అంటే ఉన్నతమార్గం అని తాత్పర్యం. ఇలా ఉత్తరాయణం, మాఘమానం మానవుణ్ణి ఉన్నత జ్ఞానమార్గంలో పయనింపజేసి, భగవత్సాక్షాత్కారప్రాప్తికి పాత్రుణ్ణి చేస్తాయి కనుక - వీటిపేర్లు సార్థకమయ్యాయి.

## సూర్యోపాసన

"సూర్య ఆత్మా జగత స్తస్థుషశ్చ" - మనసౌర కుటుంబంలోని అన్నిప్రాణులకూ సూర్యుడే ఆత్మ. కృష్ణయజుర్వేదంలోని - ఆరణ్యకభాగంలో 'అరుణప్రశ్న'

(అరుణకేతుకం) వుంది. ( ప్రశ్న = కొన్ని ప్రకరణాల సముదాయం) దీన్ని పారాయణం చేస్తే ఋణ, రోగ, శత్రుబాధలు నశిస్తాయి. ఇది సూర్యపారమ్యాన్ని వివరించే ప్రశ్నం. మనం మంత్రపుష్పాల్లో ఒకటిగా పేర్కొనే "యోఽపాం పుష్పం వేద, పుష్పవాన్ ప్రజావాన్, పశుమాన్ భవతి" అనే వాక్యా లున్న మంత్రం 'అరుణం' లోనిదే! "జలములయొక్క పుష్పస్వరూపం తెలుసుకొన్నవాడు పుష్పవంతుడు, సంతానవంతుడు, పశుసంపత్ సమృద్ధిమంతుడూ అవుతా"దని అర్థం. అంటే - మనశరీరంలో జీవాత్మ అనే పేర్తో రూఢిగా వుండే ఆత్మచైతన్యమే జలపుష్పం. ఆ చైతన్యంయొక్క "అనం" అనగా ప్రాణం అనే స్పందనకు కారణం సూర్యగోళంలోని సౌరచైతన్యం. ఈ జీవాత్మ చైతన్య మనేపుష్పం, సౌరచైతన్య మనేపుష్పం రెండూ ఒకటే! ఇవి వేరు కావు - అని తెలుసుకొన్నవానికి మోక్షపుష్పం ఆఘ్రాణితం (వాసన చూడబడుతుంది=ఆ పుష్పాన్ని వాసనచూచినవాడు అవుతాడు.) అవుతుం దని తాత్పర్యం. ఈ జీవాత్మచైతన్యం

జలభహుళమైన మానవరూపాల్లో వుంటుంది. ఇదే నారాయణతత్త్వం! ( నారా=జలము, నరులు; అయనం=స్థానము. జలములను, నరులను స్థానంగా గలవాడు నారాయణుడు) మన శరీరంలో కూడా 90% నీరేకదా ఉన్నది! కనుక సూర్యుడు సకలాత్మ!

## ఆరోగ్యదాత - సూర్యుడు

జ్యోతిశ్శాస్త్రం - "ఆత్మప్రభావశక్తిశ్చ పితృచింతా రవేఃఫల"మ్మని సూర్యగ్రహఫలితాన్ని చెప్పింది. సూర్యోపాసనవల్ల, సూర్యగ్రహప్రభావంవల్ల ఆత్మశక్తి పెరుగుతుంది. నేత్రశక్తి పెరుగుదలకూ, హృద్రోగనివారణకూ సూర్యుడే ఆరాధ్యుడు. మేషరాశిలో సూర్యుడు ఉండగా జన్మించేవా రందరూ ఆత్మప్రభావాధికులుగా ఉంటా రని జ్యోతిష్యజ్ఞులు చెప్తారు. సూర్యుడు ఆరోగ్య ప్రదాత. "ఆరోగ్యం భాస్కరా దిచ్ఛేత్" కదా! సూర్య కాంతిలోని నీలికిరణాల ప్రభావంవల్లనే మనశరీరం సహజసిద్ధంగా విటమిన్ 'డి'ని ఉత్పత్తిచేసుకొంటోంది. ∵ విటమిన్ లోపిస్తే ఎముకల పెరుగుదల తగ్గిపోతుంది

సూర్యకిరణజన్య సంయోగంవల్లనే సృష్టి, ఆహారం, పోషణ మున్నగునవి ఏర్పడుతున్నాయి. సూర్యకిరణాలు మానవశరీరంపై తప్పక ప్రసరించాలి. అందుకే వైదిక వాఙ్మయం సంధ్యావందనం, సూర్యనమస్కారాలు, అర్ఘ్యప్రదానం - మున్నగు ప్రక్రియల్ని ప్రవేశపెట్టింది.

## సప్తాశ్వుడు - సూర్యుడు

సూర్యకిరణకాంతి ఏడురంగులతో ఉంటుంది. ఆ కాంతివర్ణాలనే ఏడుగుఱ్ఱాలుగా పేర్కొని, సూర్యుణ్ణి 'సప్తాశ్వుడు', 'సప్తసప్తి' అన్నారు. వాస్తవానికి 'వేగ'మనేది ఒక్కటే అతనిగుఱ్ఱం.(ఇతరగ్రహాలకు మందశీఘ్రగమనా లుంటాయి). సూర్యునికి గమనం ఒక్కటే! దానిపేరే "సప్త". కాగా "సప్త" అనేపేరు గల గుఱ్ఱం (అశ్వం) అనగా కాంతిగమనవేగం ఒక్కటే ఏడుగా వర్ణితమైంది. "అరుణం" - ఈ విషయాన్ని వివరించింది. స్థూలదృష్టికి కాంతికిరణం ఏడురంగుల్తో గోచరించినా అతినీల లోహితాదికిరణాలు కోట్లకొలదీ వున్నా యని పేర్కొంటు న్నారు - శాస్త్రజ్ఞులు. అశ్వా లంటే కిరణాలే!.

"అశ్వ-అశ్నుతే గమనే నేత్యశ్వః - అశూ వ్యాప్తౌ" గమనంతో వ్యాపించేది అని వ్యుత్పత్తి. కిరణాలు గమనంతో వ్యాపిస్తాయి కనుక అశ్వము లయ్యాయి. "హయః-హయతీతి-హయతి గచ్ఛతీతి హయః" శీఘ్రంగా పోయేది. సప్తిః=గుఱ్ఱం. "సపతి సేవాదిధర్మేణ-షప సమవాయే" సేవాదిధర్మాలతో కూడింది. ఇలా అశ్వాదిశబ్ద వ్యుత్పత్తులు - గుఱ్ఱాన్ని పేర్కొనేవి - అన్నీ గమనాన్నే సూచిస్తుండటం విశేషం! "తస్మా దశ్వా అజాయత" అని వేదంకూడా సృష్టియజ్ఞంలో మొదట ఏర్పడింది 'అశ్వమే' అనింది.

ఓంకారస్ఫోటనంలో మొదట కాంతి ఏర్పడింది. ఆ కాంతియే సూర్యుడు. ఆ అశ్వాలే అతనికిరణాలు. సూర్యుడంటే 'కిరణాలనూ, ప్రాణశక్తుల్ని, జలములందలి రసాన్నీ స్వీకరించేవాడు. అకాశంలో సంచరించువాడు. లోకాన్ని సృష్టించువాడు, ప్రాణుల్ని కర్మలకు ప్రేరేపించేవాడు" అని అర్థాలు."సూర్యా ద్భవంతి భూతాని, సూర్యేణ పాలితానిచ। సూర్యే లయం ప్రాప్నువంతి య స్సూర్యః

సోஃహమేవచ" సృష్టిస్థితిలయాలు సూర్యునివల్లనే జరుగుతున్నా యని సూర్యోపనిషత్తు సూచించింది.

సప్తాశ్వః - సప్త అశ్వాః యస్య సః - ఏడు గుఱ్ఱాలు కలవాడు, సప్తనామకః అశ్వః యస్య సః= 'సప్త' అనే ఒక్కగుఱ్ఱం కలవాడు అనియు వ్యుత్పత్తు లున్నాయి. కాగా అర్థా లెన్ని వున్నా - సూర్యకిరణతత్త్వంమాత్రం ఒక్కటే! ఏకచక్ర మున్నట్లే ఏకాశ్వం సూర్యరథానికి వాహనం.

ఏకచక్రరథం - రథః - రమంతేఽత్ర- దీనియందు క్రీడింతురు. అనగా సంతోషిస్తా రని అర్థం. ఆనందకారణ మైనది, విజయసాధనమైనదికూడ! చక్ర మంటే రథగమనాన్ని చేసేది - అని వ్యుత్పత్తి. ఆనందస్థానం రథంకాగా, ఆనందగమనాన్ని కల్గించే హృదయం చక్రం అవుతుంది. ఆనందాన్ని సర్వత్ర వ్యాపింపజేసే మనస్సు ఒక్కటే - అదే కాంతికిరణరూపమైన సప్తనామక అశ్వం. అదే సప్తధా విభజింపబడి - సప్తాశ్వా లయింది.

రథసప్తమినిగూర్చి ఆలోచించేకొద్దీ ఎన్నో తాత్త్విక విశేషాలు గోచరిస్తాయి.

మనకు కన్పించే సూర్యు డొక్కడే అయినా - బ్రహ్మాండంలో ఇంకా 11 మంది సూర్యులు (సూర్య గోళాలు) ఉన్నట్లు ఇటీవల శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. మన ప్రాచీనమహర్షులు ద్వాదశాదిత్యులు (ద్వాదశాత్మా) ఉన్నా రని ఎన్నడో గుర్తించియే ఉన్నారు. వారు - మిత్ర,రవి, సూర్య, భాను, ఖగ, పూష, హిరణ్యగర్భ, మరీచి, ఆదిత్య, సవిత, అర్క, భాస్కరులు. (ఈ పేర్ల విషయంలో కొన్నితేడాలున్నాయి). సర్వమూ వాసుదేవ మయమే కనుక వాసుదేవద్వాదశాక్షరీ మంత్రతేజమే ఈ ద్వాదశాదిత్యరూపంలో ప్రకాశిస్తూం దని భావించవచ్చు. ఈ ద్వాదశాదిత్యులే సంవత్స రాత్మకమైన కాల విభాగంలోని ద్వాదశమాసాలకూ అధిదేవతలుగా పేర్కొనబడినారు. రాశులుకూడ ఇందువల్లనే 12 గా ఏర్పడినాయి. సూర్యుడు ఒక్కొక్క మాసంలో ఒక్కొక్క రాశిలో సంచరిస్తాడు.

సుప్రసిద్ధమైన గాయత్రీమంత్రం సూర్యపరమైనదే! వేదాల్లోని సౌరసూక్తాలూ, రామాయణంలోని ఆదిత్య

హృదయం, సూర్యారాధనయొక్క ప్రాచీనతను సూచిస్తున్నాయి. సూర్యోపాసనతో అనేకలాభాలు పొందిన వా రున్నారు. అగస్త్యుడు బోధించిన "ఆదిత్యహృదయ" ప్రభావంతోనే శ్రీరాముడు రావణుణ్ణి సంహరింపగల్గిన విషయం పరమసత్యంకదా! మయూరుడు సూర్యాను గ్రహంతో, కుష్ఠరోగవిముక్తుడైనాడు. అతని "మయూ రశతకం" సుప్రసిద్ధం. సూర్యానుగ్రహంవల్లనే ద్రౌపది "అక్షయపాత్ర"నొందటంతో, అరణ్యవాసకాలంలో ఆహారసమస్యలేకుండా, అతిథిసత్కారాలతో పాండవులు ధన్యులైనారు. ఇలా ఎన్నో దృష్టాంతా లున్నాయి.

## రథసప్తమి - ఆధ్యాత్మిక స్ఫూర్తి

ప్రతిపండుగలోనూ ఆధ్యాత్మికస్ఫూర్తి అంతర్గతంగా ప్రకాశిస్తూనే వుంటుంది. మనభారతీయకర్మ కాండలోని విశిష్టత అట్టిది! ఆధ్మాత్మికానందాన్ని కల్గించనిపండుగ కేవలం వినోదానికీ, విలాసానికీ, పిండివంటలకూ మాత్రమే పరిమిత మవుతుంది. రథసప్తమి బోధించే ఆధ్మాత్మిక సందేశ మేమిటో సంగ్రహంగా భావిస్తాము.

సూర్యరథానికి ఒక్కటే చక్రం. దానికి ఆకులు ఆరు. గుఱ్ఱాలు ఏడు. అనూరుడు సారథి. నిరంతర ప్రయాణం, కాంతులు విరజిమ్మడం అతనిగుణం. ఇది భౌతికస్వ రూపం. కాలాత్మకంగా చూస్తే "రథే విశ్వమయే చక్రంకృత్వా సంవత్సరాత్మకమ్। ఛందాం స్యశ్వాః సప్తయుక్తాః స్వయం పర్యేతి భావయన్" - సూర్యునికి సంవత్సర మనేది చక్రం. విశ్వమే రథం. ఛందస్సులే ఏడుగుఱ్ఱాలు. ఆరు ఋతువులే ఆరు ఆకులు.

(ఛందస్సులు = మార్గాలు - అనే సప్తవర్ణకిరణ ప్రసారాలు) మాఘశుద్ధసప్తమినాడు సూర్యుడు అదితి కశ్యపులకు జన్మించినందున సప్తమిని 'సూర్యమాతృక' అన్నారు. రథసప్తమితో చీకటి, చలి తొలగి - అంటే 'మాయ' తొలగి, కాంతియుగం ప్రారంభమవుతుంది.

చంద్రుణ్ణి కీర్తికీ, సూర్యుణ్ణి ప్రతాపతేజస్సులకూ ఉపమానంగా చెప్తారు - కవులు. ఆధ్యాత్మికంలో ఇరు వురినీ "జ్ఞానచంద్రుడు, జ్ఞానభాస్కరుడు" అంటూ జ్ఞానానికి సంకేతంగా పేర్కొంటారు. సూర్యకాంతియేకదా

చంద్రునిపై ప్రసరించి, అతణ్ణి తేజోవంతుణ్ణి చేస్తున్నది! జ్ఞానం ఏకమే కాని అనేకం కాదు. రథ-సప్తమి అనే రెండు శబ్దాలు ఒక్కటై జ్ఞానసూర్యారాధనను ప్రబోధిస్తున్నాయి.

ఆధ్యాత్మికంగా రథాన్నీ, సప్తమినీ, రథాన్నిలాగే గుఱ్ఱాలనూ, చక్రాన్నీ, ఆకులనూ సూర్యుణ్ణీ భావిస్తే ఎట్టి తాత్త్వికానందస్ఫూర్తి ఏర్పడుతుందో చూద్దాం.

వ్యష్టి (వ్యక్తిపరంగా) తత్త్వంలో - శరీరమే రథం. జ్ఞానమే చక్రం. షడ్గుణాలే ఆరు ఆకులు. సప్తజ్ఞానభూమికలే సప్తాశ్వాలు (జ్ఞానభూమికలు 1) శుభేచ్ఛ 2) విచారణ 3) తను మానసి 4) సత్త్వాపత్తి 5) సంసక్తి 6) పదార్థ భావన 7) తురీయము) మనస్సే ప్రగ్గాలు. బుద్ధియే సారథియైన అనూరుడు. పరమాత్మయే సూర్యుడు. హృదయమే పరమాత్మ కూర్చుండు పీఠం. జీవుని ప్రయాణ సాధనం శరీరం. ఇదే రథం "రమంతే౽త్ర రథః" - దీనియందు క్రీడిస్తారు' అని వ్యుత్పత్తి. ఇది జీవుని క్రీడాసాధనమైన శరీరానికి సంకేతం. ఏకచక్రం -

ఏకజ్ఞానం - అంటే పరమాత్మలక్ష్యమైన జ్ఞానం. పరమాత్మనూ, అతని క్రీడాస్థానమైన శరీరరథాన్ని మోస్తూ, తిరుగుతుంది - జ్ఞానచక్రం.

షడ్గుణాలు (ఐశ్వర్యం, ధర్మం, యశస్సు, శ్రీ, జ్ఞానం, వైరాగ్యం) ఆ చక్రాని కున్నఆకులు. ఇవి ఆత్మగుణాలు! ఇవన్నీ కల్గివుండటమే దైవగుణసంపత్తి. మనస్సు అనే ప్రగ్గంతో, నిశ్చయాత్మకమైన బుద్ధి అనే సారథి నియమించి, జ్ఞానభూమికలను గమ్యం చేరుస్తూ, వాటిల్ని భగవదున్ముఖం చేస్తాడు. ఇక రథికుడు (రథంలో పయనించువాడు) పరమాత్మయే!

సమష్టిపరంగా చూస్తే, విశ్వమే రథం! కాలమే చక్రం షడ్భావవికారాలే (ఉత్పత్తి, స్థితి, పరిణామం, వృద్ధి, క్షయం, నాశం) ఆకులు. సప్తజన్మలే సప్తాశ్వాలు (సప్తజన్మలు - దేవతలు, మానవులు, మృగములు, పక్షులు, కీటకములు, జలచరములు, వృక్షములు). పరమాత్మయే సూర్యుడు, మనస్తత్త్వమే ప్రగ్గాలు. బుద్ధితత్త్వమే సారథియైన అనూరుడు. (ఊరువులు

(తొడలు) లేనివాడు కనుక స్థిరంగా వుంటాడు). ఇదంతా కాలావరణంతో కూడిన విశ్వాత్మకసృష్టియొక్క సమష్టి రూపం!

యోగశాస్త్రరీత్యా - శరీరమే రథం. కుండలినీ శక్తియే ఏకచక్రం. మూలాధార, స్వాధిష్ఠాన, మణిపూర, అనాహత, విశుద్ధి, ఆజ్ఞా - అనే షట్చక్రాలే ఆరుఆకులు. సప్తావరణాలే (భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం, మహత్తు, అహంకారం) సప్తాశ్వాలు. చిదాత్మయే సూర్యుడు. కుండలినీశక్తియొక్క సంచారమే సూర్యునిసంచారం. అనగా ఇడాపింగళామార్గద్వయంలో సంచరిస్తూ, సుషుమ్నాస్థానంలో దివ్యతేజస్సుతో ప్రకాశిస్తాడు - సూర్యుడు.

## తిరుమలలో - రథసప్తమి

శ్రీతిరుమలేశునికీ, రథసప్తమికీ అవినాభావ సంబంధమున్నది. శ్రీస్వామివారికీ, సూర్యునికీ సప్తసంఖ్య ఇష్టమైనది. శ్రీవారు ఏడుకొండలపై ఉండి భక్తుల్ని కాపాడుతున్నాడు. సూర్యుడు ఏడుగుఱ్ఱాలపై పయనిస్తూ,

ఇలా శ్రీస్వామివారుగూడా తిరుమలలో శ్రావణ పూర్ణిమనాడు ఉపాకర్మ మహోత్సవం జరుపుకొంటూన్నా రంటే- ఉపాకర్మ మహత్త్వం ఎంత మహత్త్వమోకదా!

శ్రావణమాసమే కాక, ప్రతి శ్రవణనక్షత్రమూ శ్రీవారి అవతారనక్షత్రం అనే పవిత్రభావంతో తిరుమలలో విశేషోత్సవం జరుగుతుంది.

'శ్రవణ'లో అవతరించిన శ్రీస్వామివారి దివ్యవైభవాన్ని భక్తిశ్రద్ధలతో శ్రవణం చేయడం చతుర్విధపురుషార్థ ప్రాప్తికి పరమసోపానం! అమృతపానంకంటే శ్రీవారిదివ్యకథా సుధాపానం ఉత్తమోత్తమం! కలియుగంలో శ్రవణం, స్మరణం- సంసారతరణోపాయాలు!

"శ్రీ వేంకటేశచరణౌ శరణం ప్రపద్యే"

**సూర్యాష్టకమ్ (శివుడు చెప్పినది) :**

(సూర్యోదయ సమయంలో సాష్టాంగనమస్కారాలు చేస్తూ పఠించడంమంచిది. ఇట్లు వీలుకానిచో, ఉదయం సూర్యునికి అభిముఖంగా పద్మాసనంలో కూర్చొని, నమస్కరిస్తూ పఠించిననూ మంచిది)

**ఆదిదేవ! నమ స్తుభ్యం ప్రసీద మమ భాస్కర!**
**దివాకర! నమ స్తుభ్యం ప్రభాకర! నమోஉస్తుతే ॥ 1**

**తాత్పర్యం :-** ఓ ఆదిదేవా! భాస్కర! దివాకర! ప్రభాకర! నీకు పునఃపునః నమస్కారములు. నన్ను కరుణించుము.

(జీవసృష్టికి మూలం సూర్యకిరణాలే! భగవంతుడు ఆధ్యాత్మికోపదేశం మొట్టమొదట సూర్యునికే చేయడం జరిగింది. కాంతిని కల్గించేవాడు-భాస్కరుడు. దినాన్ని కల్గించేవాడు దివాకరుడు, కాంతిని చేసేవాడు ప్రభాకరుడు)

**సప్తాశ్వరథ మారూఢం ప్రచండం కశ్యపాత్మజమ్ ।**
**శ్వేతపద్మధరం దేవం తం సూర్యం ప్రణమా మ్యహమ్॥ 2**

వేంకటాచలం ప్రతిధ్వనిస్తుండగా హారతి గైకొని, భక్తుల్ని కరుణిస్తారు. పిదప శేష, గరుడ, హనుమద్వాహనాలపై మలయప్పస్వామి వా రొక్కరే ఉత్సవానికి వస్తారు. మధ్యాహ్నం చక్రత్తాళ్వార్ ఒక్కరే శ్రీవరాహస్వామివారి సన్నిధిలో చక్రస్నానం చేస్తారు. తరువాత ఉభయనాంచారులతో శ్రీమలయప్ప స్వామివారు కల్పవృక్ష, సర్వభూపాల వాహనాలపై ఉత్సవానికి వస్తారు. ఏడవదైనచంద్ర ప్రభవాహనంపై సాయంకాలం - స్వామివా రొక్కరే, (ఉదయంవలె) ఉత్సవకైంకర్యం గైకొంటారు.

ఉదయం సూర్యప్రభతో ప్రారంభమై, సాయంకాలం చంద్రప్రభతో రథసప్తమినాటి ఏడుమార్లు ఉత్సవం పూర్తి అవుతుంది. సూర్యచంద్రు లిద్దరూ శ్రీవారినేత్రాలేకదా!

హృదయోల్లాసంతో ఉదయం శ్రీస్వామివారు ఒంటరిగానే వచ్చి. తసఏకచక్రరథత్వాన్నీ, ఏకచ్ఛత్రాధిపత్యాన్నీ ప్రకటిస్తూ, చతుర్విధభక్తులకు, చతుర్విధ పురుషార్థాలనూ, చతుర్విధమోక్షాలనూ ప్రసాదిస్తారు -

కనుకనే దేవేరులను పిల్చుకరారు కాబోలు! సూర్యుడు తనదక్షిణనేత్రం, శేషుడు తనశయ్య, గరుడుడు – తనసంచారవాహనం. హనుమంతుడు రామావతారంలో తనను వహించినవాడు. చంద్రుడు తనవామనేత్రం. ఈయైదు వాహనసేవలూ ఒక్క మార్వైనా స్వామి తానే ప్రత్యేకంగా ఉపయోగించుకోవడం న్యాయమేకదా!

కల్పవృక్ష, సర్వభూపాలవాహనాలు ఉభయ నాంచారులకూ, తనకూ సమానవే కనుక దేవీ ద్వయంతో విచ్చేసి, సర్వభక్తులకూ కల్పవృక్షమై, కైంకర్యపరుల సర్వమనోరథాలను సఫలంచేసి, అనుగ్రహించి, దేవేరులను మందిరానికి పంపి, సాయంకాలం ఏకాంతంగా ఆనందనిలయాన్ని ప్రవేశించి, దేవేరులతో ఇష్టాగోష్ఠితో ఆనందంగా విశ్రాంతి గైకొంటారు – శ్రీవారు – మలయప్ప మూర్తియై.

శ్రీరామచంద్రుడే నిత్యమూ సూర్యారాధకుడు కాగా – ఇక సామాన్యులస్థితి చెప్పనేల? సూర్యుడు త్రిమూర్త్యా

త్మక స్వరూపుడు. సూర్యుడు నెల కొక్కరూపాన్ని పొందుతూ ప్రకృతిని రక్షిస్తున్నాడు. కర్మసాక్షియై సకలజీవులకర్మలను గమనిస్తున్నాడు. అందరి బుద్ధులను నడిపిస్తున్నాడు. వర్షాన్ని అనుగ్రహిస్తున్నాడు. మానవశరీరరూపనిర్మాణానికి కారణమైన వైవస్వతమను తత్త్వానికి కారణమైనవాడు. ఇంతటి ప్రభావసంపన్నుడైన సూర్యభగవానుని జయంతియైన "రథసప్తమి" ని గూర్చి సంగ్రహంగా భక్తకోటికి అందించే మహాభాగ్యం - ఈ పుస్తకకైంకర్యం!

ఈ సేవలో చేయూత నిచ్చిన పెద్ద లందరికీ పునః పునః కృతజ్ఞతాంజలులు.

## సూర్య ప్రార్థన

"జపాకుసుమసంకాశం కాశ్యపేయం మహా ద్యుతిమ్ ।
తమోఘ్నం సర్వపాపఘ్నం ప్రణతోఽస్మి దివాకరమ్ ॥

("ఎఱ్ఱని దాసానిపువ్వురంగువంటి రంగుతో ప్రకాశించేవాడూ, కశ్యపునికొడుకూ, మహాకాంతి

మంతుడూ, చీకటిని తొలగించేవాడూ, సర్వ పాపాలనూ హరించేవాడూ అయిన సూర్యునికి నమస్కారం")

## సూర్యునికి అర్ఘ్యమిచ్చేమంత్రం

"సప్తసప్తివహ ప్రీత! సప్తలోకప్రదీపన!
సప్తమీసహితో దేవ! గృహాణార్ఘ్యం దివాకర!"

('సప్త' అనే పేరున్నదానిచేగానీ, సప్తసంఖ్యాత్మకమైన అశ్వాల వాహనంచేగానీ ప్రీతినొంది, సప్తలోకాలనూ ప్రకాశింపజేసే ఓదివాకరా! సప్తమితో కూడినవాడవై నే నిచ్చే ఈ అర్ఘ్యాన్ని స్వీకరించు")

## రథ సప్తమినాటి శిరస్నానంవేళ పఠించవలసిన మంత్రశ్లోకం

"య దాజన్మకృతం పాపం మయా జన్మసు జన్మసు
త న్మే రోగంచ శోకంచ మాకరీ హంతు సప్తమీ॥
ఏతజ్జన్మకృతం పాపం యచ్చ జన్మాంతరార్జితం।
మనోవాక్కాయజం యచ్చ జ్ఞాతాజ్ఞాతేచ యే పునః॥

ఇతి సప్తవిధంపాపం స్నానా న్మే సప్తసప్తికే !
సప్తవ్యాధిసమాయుక్తం హర మాకరి సప్తమి"

*(జన్మ జన్మాంతారాల్లో, మనోవాక్కాయాల్లో, తెలిసీ, తెలియక చేసిన సప్తవిధ పాపాలవల్ల ఏర్పడిన రోగం, శోకం, మున్నగునవన్నీ ఓ లక్ష్మీకరమైన రథసప్తమీ! నిన్ను స్మరిస్తూ చేస్తున్న ఈ స్నానంతో నశించుగాక!)*

**॥ ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ॥**




ప్రకాశకులు : శ్రీ ఏ.పి.వి.ఎన్. శర్మ, ఐ.ఏ.ఎస్. కార్యనిర్వహణాధికారి

ముద్రణ : ఆదిశ్రీ, తిరుపతి. ఫోన్ : 0877 - 3295309